క్లుప్తంగా

సర్మస్ హుసేన్సీ దర్గాలో ఫాతేహాలు



అలంకరణలో స్వామి సమాధి

బొమ్మనహాళ్: మండలంలోని దర్గాహొన్నూరు సర్మస్ హుసేన్సీ స్వామి దర్గాలో గురువారం ప్రత్యేక ఫాతేహాలు సమర్పించారు. స్వామి దర్శనార్థం ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. దర్గా పెద్దలు ఉదయం స్వామి సమాధికి గంధం పూసి నూతన వస్త్రాలతో అలంకరించి ప్రత్యేక ఫాతేహాలు, ప్రార్థనలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దర్గా ఆవరణలో కందూరీలు చేశారు.

6న మండల సమావేశం

కూడేరు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ నాగభూషణరెడ్డి గురువారం తెలిపారు. ఎంపీపీ జెడ్పీటీసీ, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు హాజరుకావాలన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

కుందుర్పి: జన విజ్ఞాన వేదిక చెకుముకి మండల స్థాయి పరీక్షల్లో తెనగల్లు హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరచి జిల్లాస్థాయికి ఎంపికైనట్లు పీఈటీ మహేష్ గురువారం తెలిపారు. ఇటీవల నిర్వహించిన మండల స్థాయి జన విజ్ఞాన వేదిక పరీక్షల్లో 9,10వ తరగతులకు చెందిన భరత్‌కుమార్, గురుచరణ్, బిందుప్రియ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. విద్యార్థులను హెచ్‌ఎం వరలక్ష్మి,ఉపాధ్యాయులు నంజుండప్ప, రాము తదితరులు అభినందించారు.

ఘనంగా బ్రెయిలీ జయంతి

కూడేరు: స్థానిక భవిత కేంద్రంలో గురువారం అంధుల లిపికర్త లూయీ బ్రెయిలీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో హైస్కూల్ ఇన్‌చార్జ్ హెచ్‌ఎం అమర్ నాథ్, ఐఈడీఎస్ఎస్ రమేష్‌రెడ్డి, ఐఈఆర్టీ మస్తానయ్య, దివ్యాంగ చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కనకదుర్గమ్మ సేవలో మెట్టు



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం: విజయవాడ కనకదుర్గమ్మ సేవలో ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి తరించారు. గురువారం ఆయన ఆలయం వద్దకు చేరుకోగానే ఈఓ రామరావు ఆధ్వర్యంలో అర్చక బృందం ఘన స్వాగతం పలికారు. వేద మంత్రోచ్చారణల మధ్య ఆలయంలోకి తీసుకెళ్లి పూజలు చేయించారు. ఆయన వెంట పలువురు స్థానిక నాయకులు ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

బెళుగుప్ప: స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం వద్ద ఏపీటీఎఫ్–1938 నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలను ఎంఈఓలు మల్లారెడ్డి, హరికృష్ణ గురువారం ఆవిష్కరించారు. మండల శాఖ అధ్యక్షుడు చెన్నబసయ్య, అదనపు కార్యదర్శి హనుమంతునాయక్, జిల్లా కార్యదర్శి మద్దిలేటప్ప, మండల ప్రధాన కార్యదర్శి వజీర్ బాషా, సభ్యులు పాల్గొన్నారు.

ఎరువుల షాపులు తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

విడపనకల్లు: మండల కేంద్రంలో ఫర్టిలైజర్ షాపులను గురువారం ఇంటర్నల్ స్క్వాడ్ అధికారులు తనిఖీ చేశారు. జైకిసాన్, జువారి ఎరువుల షాపుల్లో అనుమతి లేకుండా విక్రయిస్తున్న రూ.61,860 విలువ చేసే సూక్ష్మపోషకాలు, ఎరువులను సీజ్ చేశారు. అనుమతి లేకుండా ఎరువులు, క్రిమిసంహారక మందులు విక్రయిస్తే షాపులు సీజ్ చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో తాడిపత్రి ఏడీఏ చంగల్‌రాయుడు, ఏఓ పెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి

- పింఛన్‌దారుల ఆత్మగౌరవాన్ని కాపాడారు
- పేదల కడుపు కొట్టడానికి టీడీపీ కుట్ర
- మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

బెళుగుప్ప: 'సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం. రాష్ట్రంలో పింఛన్‌దారుల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ రూ.3,000 పింఛన్‌ను దేశంలోనే ఎక్కడాలేని విధంగా అందిస్తున్న మనసున్న మారాజు జగన్' అని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ రామచంద్ర ఆధ్వర్యంలో ఎంపీపీ పెద్దన్న అధ్యక్షతన నిర్వహించిన వైఎస్సార్ పింఛన్ కానుక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో పింఛన్‌దారులకు రూ.3000 పింఛన్‌ను పెంచి ఎన్నికల హామీని సీఎం నెరవేర్చారన్నారు. గత టీడీపీ హయాంలో రాష్ట్రంలో 39 లక్షల మందికి మాత్రమే పింఛన్ అందిస్తూ సగటున నెలకు రూ. 400 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఇప్పటివరకు 66.34 లక్షల మందికి రాష్ట్రంలో పింఛన్ అందిస్తూ సగటున నెలకు రూ.1,968 కోట్లను సీఎం జగన్ పంపిణీ చేస్తున్నారన్నారు. అర్హతే ప్రామాణికంగా కులమతాలు, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. ప్రజా సంక్షేమాన్ని ఓర్వలేని టీడీపీ నాయకులు పేదల కడుపు కొట్టడానికి రాష్ట్రంలో మిగితా పార్టీలతో కలసి కుటుంబాలను సైతం విడదీస్తూ అధికారాన్ని చేజిక్కుంచుకోవాలని చూస్తున్నారన్నారు. ఇలాంటి వారికి ప్రజలే సమాధానం చెప్పాలన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం జగన్‌ను మళ్ల ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. అనంతరం మండలంలో కొత్తగా మంజూరైన 131 మంది పింఛన్‌దారులకు రూ.3,000 చొప్పున పింఛన్‌ను ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి ఆయన పంపిణీ చేశారు. మండలంలో ప్రతి నెలా 5,944 మందికి రూ. 1.75 కోట్లు అందజేస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, పార్టీ మండల కన్వీనర్ మచ్చన్న, వైస్ ఎంపీపీ పుష్పావతి, సహకార సంఘాల అధ్యక్షులు శివలింగప్ప, శ్రీనివాసులు, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాస్, సర్పంచ్ సాలిబాయి, పార్టీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు బండారు మోహన్, చేనేత కార్పొరేషన్ డైరెక్టర్ కోదండరామ్, పంచాయతీల కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ జగన్ సీఎం కావాలి

కూడేరు: ప్రతి నెలా 1న వేకువజామునే పింఛన్ నగదును అందేలా చూస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం అయితేనే తమకు భరోసా లభిస్తుందని మండలంలోని కమ్మూరులో పింఛన్ లబ్ధిదారులు అన్నారు. గురువారం పెంచిన రూ.3 నగదును లబ్ధిదారులకు సర్పంచ్ చిన్న రంగారెడ్డి ఆధ్వర్యంలో వలంటీర్లు అందజేశారు. అవ్వతాతలు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్‌కు అండగా నిలుస్తామన్నారు.



కూడేరు: లబ్ధిదారుకు పింఛన్ చేస్తున్న దృశ్యం

ఆడుదాం...ఆంధ్రా విజయవంతం చేద్దాం

కళ్యాణదుర్గం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని నియోజకవర్గ కో ఆర్డినేటర్ చల్లా కిరణ్ చౌదరి సూచించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం అర్బన్ పరిధిలోని సచివాలయాల సెక్రటరీలు, అడ్మిన్లు, వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్థాయి టోర్నమెంట్ షెడ్యూల్‌ను తయారు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ మేనేజర్ అశ్వర్థనారాయణ, శ్రీరామ్, వివిధ వార్డు సచివాలయాల అడ్మిన్లు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు పింఛన్ల పంపిణీ

రాయదుర్గం: పట్టణంలోని శాంతినగర్ వైఎస్సార్ విగ్రహం వద్ద శుక్రవారం సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వించనున్నట్లు మున్సిపల్ కమీషనర్ దివాకర్‌రెడ్డి గురువారం తెలిపారు. రూ.2,750 నుంచి రూ. 3 వేలకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పింఛన్ సాయాన్ని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప అందజేస్తారన్నారు. కార్యక్రమానికి వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, ఇన్‌చార్జులు, అధికారులు హాజరు కావాలన్నారు.

విడపనకల్లు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఉదయం 10 గంటలకు పెంచిన రూ.మూడు వేలు పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తామని ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంపీపీ కరణం పుష్పావతి గురువారం తెలిపారు. కార్యక్రమానికి ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, సమన్వయకర్త విశ్వేశ్వరరెడ్డి హాజరవుతారన్నారు.

సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా..



కార్మికులతో చర్చిస్తున్న ఎంపీ తలారి రంగయ్య

కళ్యాణదుర్గం: మున్సిపల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య అన్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద నిరవధిక సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులతో గురువారం ఎంపీ మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని, డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ ప్రభుత్వ పెద్దలతో చర్చించి కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన బోయలపల్లిలో వైఎస్సార్‌సీపీ నాయకుడు మల్లన్నను పరామర్శించారు. మల్లన్న తండ్రి బొజ్జన్న గుండెపోటుతో మృతి చెందడంతో ఎంపీ తలారి రంగయ్య, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, జెడ్పీటీసీలు బొమ్మన్న, మంజునాథ్, గుద్దెళ్ల నాగరాజు వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు గోళ్ల సూరి, తలారి వెంకటేశులు, కామక్కపల్లి మల్లి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

నేడు శెట్టూరులో ఎంపీ పర్యటన

శెట్టూరు: అనంతపురం ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య శెట్టూరులో శుక్రవారం పర్యటించనున్నారు. ఈ మేరకు జెడ్పీటీసీ కె. మంజునాథ్, ఎంపీపీ లక్ష్మిదేవి గురువారం విలేకరులకు తెలిపారు. మండలంలో ఏర్పాటు చేసిన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరవుతారన్నారు. అలాగే పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించనున్నారు. మండల వ్యాప్తంగా సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు హాజరు కావాలన్నారు.

7న సామాజిక బస్సుయాత్ర జయప్రదం చేయండి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

బెళుగుప్ప: ఉరవకొండ పట్టణంలో ఈనెల 7న వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో చేపట్టే సామాజిక బస్సు యాత్రను జయప్రదం చేయాలని నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ పెద్దన్న, పార్టీ మండల కన్వీనర్ మచ్చన్న అధ్యక్షతన నిర్వహించిన పార్టీ ప్రజా ప్రతినిదులు, ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 7న చేపట్టిన సామాజిక బస్సు యాత్రకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల వారు నాయకులు, పార్టీ ప్రజాప్రతినిధులు మండలవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఉరవకొండకు తరలిరావాలన్నారు. సామాజిక బస్సు యాత్రకు ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర రాష్ట్ర నాయకులు హాజరవుతారన్నారు. ప్రముఖులంతా మధ్యాహ్నం 1 గంటకు నియోజకవర్గంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులతో సత్యం కల్యాణ మంటపంలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొంటారన్నారు. తదుపరి 2 గంటల నుంచి పట్టణంలో సామాజిక బస్సు యాత్ర కొనసాగుతుందన్నారు. 3 గంటలకు అంబేడ్కర్ విగ్రహం వద్ద భారీ బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. అనంతరం పార్టీ నాయకులు ప్రజా ప్రతినిదులతో కలసి సామాజిక బస్సు యాత్ర కరపత్రాలను మాజీ ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, వైస్ ఎంపీపీ పుష్పావతి, బెళుగుప్ప, ఆవులెన్న సహకార సంఘ అధ్యక్షులు శివలింగప్ప, శ్రీనివాసులు, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాస్, చేనేత కార్పొరేస్ డైరెక్టర్ కోదండరామ్, బెళుగుప్ప సర్పంచ్ సాలిబాయి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీలు పెద్దఎత్తున తరలిరండి

ఉరవకొండ: ఈనెల 7న ఉరవకొండలో జరిగే వైఎస్సార్‌సీపీ సామాజిక సాధికారిక బస్సుయాత్రకు నియోజకవర్గ వ్యాప్తంగా ముస్లిం, మైనార్టీలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆపార్టీ మైనార్టీ విభాగం నేతలు పిలుపు నిచ్చారు. స్థానిక వైఎస్సాఆర్‌సీపీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షులు పామిడిజాకీర్, జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ మీరంబాషా, జేసీఎస్ కన్వీనర్ ఆసిఫ్, దర్గా కమీటి అధ్యక్షులు హోతూరుబాషా, కోఆప్షన్ సభ్యులు పామిడి సలీం, జిల్లా యువజన విభాగం కార్యదర్శి వడ్లసలీం మాట్లాడారు. కార్యక్రమంలో జెండాజిలాన్, శర్మాస్, రఫీ, తాజు, వన్నూర్‌సాబ్, అయ్యూర్‌దాదు, టైలర్‌శర్మాస్, జాఫర్, మహ్మద్‌ఆలీ, ఫోటోఖాదర్, యూనుస్, బేలగల్ షమ్ము, శిలార్‌శర్మాస్, జిలాన్, శర్మాస్, రఫీ, శంషు, సమీర్‌లు పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

విడపనకల్లు: ఉరవకొండలో ఈనెల 7న నిర్వహించే సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సీపీ వీరన్న సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ భవనంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ హనుమంతు, ఎస్సీసెల్ జిల్లా నాయకుడు సుంకన్న, మాజీ సర్పంచు కరణం భీంరెడ్డి, సర్పంచులు రామాంజినరెడ్డి, జయసింహ, మోదుపల్లి రామాంజనేయులు, దేశాయ్ చంద్రనాథ్, నాగరాజు, వీరన్న ఉలిగప్ప, రఘురాములు, రాజశేఖర్, ఉమాశంకర్, హంపయ్య, కేశన్న, రాజశేఖర్, డిష్ వెంకటేశులు, షణ్ముఖగౌడు, తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూరు: ఉరవకొండ పట్టణంలో ఈ నెల 7న నిర్వహించే సామాజిక సాధికార బస్సుయాత్రను విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి కమలపాడు వెంకటరెడ్డి, మండల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి సూచించారు.గురువారం మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఎంపీపీ రమావత్‌దేవి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సుశీలమ్మ, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి డిష్ సురేష్, ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు ప్యాపిలి కిష్ట, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు భూమా ముస్టురురెడ్డి, ఆయ కమిటీ మాజీ చైర్మన్ రామాంజనేయులు, గ్రామ కమిటీ అధ్యక్షుడు రవికాంతరెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు చంద్రానాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మోడల్ పేపర్ల పంపిణీ



పదో తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్లు అందజేస్తున్న అధికారులు

బెళుగుప్ప: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు యూటీఎఫ్ మండలశాఖ ప్రతినిధులు ఉచితంగా సాధన మోడల్ పేపర్లను పంపిణీ చేశారు. గురువారం పాఠశాలలో హెచ్‌ఎం దుర్గాప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీడీఓ రామచంద్ర, ఎంఈఓలు మల్లారెడ్డి, హరికృష్ణ పాల్గొని యూటీఎఫ్ శాఖ సభ్యులతో కలసి విద్యార్థులకు మోడల్ పేపర్లు అందజేశారు. అనంతరం యూటీఎఫ్ శాఖ నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలను మండల అధికారులు, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి అర్జున్, మండల గౌరవాధ్యక్షుడు శ్రీనివాసులుతో కలసి ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు మారుతి, శ్రీనివాసులు, మహమ్మద్ రఫీ, నాగరాజు, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ సతీమణి జ్ఞాపకార్థం అన్నదానం



అన్నదానం చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నేతలు

ఉరవకొండ: స్థానిక షిరిడి సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి సతీమణి వై.ఉమాదేవి జ్ఞాపకార్థం ఆలయ కమిటీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు గురువారం అన్నదానం నిర్వహించారు. నాయకులు వీరారెడ్డి, నరేష్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, సుధీర్‌రెడ్డి, గోవిందరెడ్డి, చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఉమాదేవమ్మ జ్ఞాపకార్థం భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం



బొమ్మనహాళ్: స్వాధీనం చేసుకున్న మద్యం ప్యాకెట్లను చూపిస్తున్న ఎస్‌ఐ ఆంజనేయులు



కంబదూరు: స్వాధీనం చేసుకున్న మద్యం ప్యాకెట్లను చూపిస్తున్న పోలీసులు

బొమ్మనహాళ్: అక్రమంగా కర్ణాటక రాష్ట్రం నుంచి మద్యం ప్యాకెట్లు తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి, 288 (90 ఎంఎల్) మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ ఆంజనేయులు గురువారం తెలిపారు. మండలంలోని బొల్లనగుడ్డం గ్రామానికి చెందిన బోయ తిప్పేస్వామి కర్ణాటక రాష్ట్రం నుంచి మద్యం ప్యాకెట్లు తరలిస్తుండగా గోవిందవాడ క్రాస్ వద్ద అరెస్టు చేశమన్నారు. మద్యం ప్యాకెట్లు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని, అతడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. గ్రామాల్లో ఎవరైనా మద్యం విక్రయించినా, సరఫరా చేసినా 9346010584 (ఎస్‌ఐ) నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

కంబదూరు: అక్రమంగా తరలుతున్న కర్ణాటక మద్యాన్ని కంబదూరు పోలీలను పట్టుకున్నారు. కళ్యాణదుర్గానికి చెందిన అంజినమ్మ కర్ణాటక మద్యాన్ని తరలిస్తుండగా కంబదూరు పోలీసులు గుర్తించి గురువారం స్థానిక చెక్ పోస్టు వద్ద అరెస్టు చేశారు. ఆమె నుంచి 150 టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

భక్తుల కొంగుబంగారం నారాయణార్యరూఢ స్వామి



నారాయణార్యరూఢ స్వామి మూలవిరాట్

బెళుగుప్ప: మండలంలోని విరుపాపల్లిలో వెలసిన సద్గురు నారాయణార్యరూఢ స్వామి కొలిచిన భక్తుల పాలిట కొంగు బంగారంగా వెలుగొందుతున్నారు. సద్గురువు రాంపురం ఎర్రితాత గురుపరంపరలో ఒకరుగా ఆధ్యాత్మిక, కాలజ్ఞాన బోధనలను భక్తులకు ఉపదేశిస్తూ కీర్తి గడించారు. తన మహిమలను ఈ ప్రాంతంతో పాటు కర్ణాటకలోనూ చూపుతూ సద్గురువుగా మారారు. విరుపాపల్లిలో 1973లో పరమపదించడంతో ఆయన సమాధి చుట్టూ భక్తులు ఆలయాన్ని నిర్మించారు. అప్పటి నుంచి ప్రతి ఏటా 50 సంవత్సరాలుగా ఆరాధన పూజలు, రథోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తున్నారు.

నేడు స్వామి రథోత్సవం

మార్గశిర మాసం బహుళ నవమి శుక్రవారం రాత్రికి నారాయణార్యరూఢ స్వామి 50వ ఆరాధనోత్సవాన్ని నారాయణార్యరూఢ స్వామి ట్రస్టు నిర్వాహకుడు మారాచి సూర్యారాయణస్వామి ఆధ్వర్యంలో కొనసాగిస్తారు. రథోత్సవం సందర్భంగా ఆలయంలో తొలుత స్వామి మూలవిరాట్, మహిమాన్విత ఊయలకు జరిగే గంగపూజ, పంచామృతాభిషేక పూజా కార్యక్రమాలను మర్తాడు మఠాధ్యక్షుడు జ్ఞానమూర్తిస్వామి, దివంగత భీమిరెడ్డి సోదర కుటుంబ సభ్యుల చేత నిర్వహిస్తారు. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రికి ఆలయ కమిటీకి చెందిన గ్రామ బృందాలతో కలిపి జిల్లా స్థాయి భజన పోటీలను నిర్వహిస్తున్నట్లు మఠం సభ్యులు తెలిపారు. జెడ్పీటీసీ సభ్యురాలు కుమ్మతి మమత, త్రిలోక్‌రెడ్డి దంపతులు దాతలుగా రూ.5000, రూ.4000, రూ.3000, రూ.2000, రూ.1000 చొప్పున మొదటి ఐదు స్థానాల్లో నిలిచిన భజన బృందాలకు ప్రోత్సాహక బహుమతులు ప్రదానం చేయనున్నారు. అలాగే ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు



కలుగోడులో పశువులకు టీకాలు వేస్తున్న దృశ్యం

గుమ్మఘట్ట: మండలంలోని కలుగోడు, రంగచేడు గ్రామాల్లో 735 పశువులకు గురువారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు పశువైద్యుడు నవీన్‌కుమార్ తెలిపారు. జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం ద్వారా వ్యాధి ప్రబలకుండా ముందస్తుగా ఉచితంగా టీకాలు అందించామన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు అందజేస్తామన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది ప్రహ్లాద, గోపాలమిత్రలు రమేష్, పాలయ్య, హనుమంత, తిప్పేస్వామి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్టుకు దరఖాస్తు చేసుకోండి

కుందుర్పి: ఎస్కే చారిటబుల్ ట్రస్టు పర్యవేక్షణలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 9,10వ తరగతి విద్యార్థులకు ఈ నెల 28న టాలెంట్ టెస్టు నిర్వహిస్తున్నట్లు ట్రస్టు నిర్వాహకుడు లెనిన్‌బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జ్ఞాపకార్థం టాలెంట్ టెస్టు నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 10 లోపు చారిటబుల్ ట్రస్టు కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

మోటార్ల బంద్‌కు యత్నం

కూడేరు: మండలంలోని పీఏబీఆర్ డ్యాం వద్ద ఉన్న అనంత తాగునీటి ప్రాజెక్ట్ నుంచి అనంతపురం పట్టణానికి తాగునీరు సరఫరా కాకుండా మోటర్లను గురువారం అనంత మున్సిపల్ కార్మికులు బంద్ చేసేందుకు ప్రయత్నించారు. అప్రమత్తమైన పోలీసులు కార్మికులను అడ్డుకున్నారు. ప్రజలకు మంచి నీరు సరఫరా కాకుండా చేయడం సరికాదని , మీ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని పోలీసులు సూచించారు. దీంతో కార్మికులు ప్రాజెక్ట్ ఎదుట ఆందోళనకు దిగారు. ఉన్నతాధికారులు స్పందించి తమ సమస్యలకు పరిష్కార మార్గం చూపాలని కార్మికులు కోరారు.

దళితులపై దాడులు అరికట్టాలి

బ్రహ్మసముద్రం: దళితులపై దాడులు అరికట్టాలని కోరుతూ బ్రహ్మసముద్రం మండలం కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, దళితులకు రక్షణ కల్పించాలన్నారు. ఇటీవల మండంలోని భైరసముద్రం గ్రామంలో దళితులపై జరిగిన దాడిలో దోషులను శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ జేఏసీ తాలూకా ఇన్‌చార్జి చెలిమప్ప, శ్రీరాములు, బాబు, మల్లేష్, వన్నూర్‌స్వామి, నాగరాజు, ఆంజనేయులు, లోకేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోండి

కళ్యాణదుర్గం రూరల్: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ సాలమాన్ సూచించారు. గురువారం మండలంలోని తిమ్మసముద్రం, మానిరేవు పంచాయతీల్లో వికసిత్ భరత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అందిసున్న పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ బాలజీ, సర్పంచ్ సోమశేఖర్, మానిరేవు సర్పంచ్ నిర్మలమ్మ, నాయకులు అధికారులు పాల్గొన్నారు.